## క్లుప్తంగా

### న్యాయమూర్తికి సన్మానం



న్యాయమూర్తిని సన్మానిస్తున్న న్యాయవాదులు

మధిర: మధిర కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.ధీరజ్ కుమార్ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కోర్టుకు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కోర్టు హాల్‌లో న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మధిర కోర్టులో ఆయన స్థానంలో ప్రస్తుతానికి ఎవరినీ నియమించలేదు. న్యాయమూర్తిని సన్మానించిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, గోపాల్, కోట జ్ఞానేశ్, కట్టా పూర్ణచంద్రరావు, పత్తిపాటి కృష్ణారావు, గంధం శ్రీనివాసరావు, ఏపీపీ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

### ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మధిర: మధిర పట్టణంలోని బంజారా కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 29 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, సర్వ దైవత్య, నవగ్రహ హోమాలు నిర్వహించారు. రాత్రి 8 గంటల నుంచి స్వామివారి సామూహిక కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతులు, కల్యాణపు పుల్లారావు, ముత్తయ్య, రామారావు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు.

### నియామకం

కల్లూరు రూరల్: జేపీఎస్‌లు సమ్మె చేస్తుండటంతో గ్రామ స్థాయిపాలన సజావుగా సాగేందుకుగాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జ్ అధికారుల నియమించినట్లు ఎంపీడీఓ బి.రవికుమార్ తెలిపారు. సోమవారం తనచాంబర్‌లో మాట్లాడుతూ.. మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో నలుగురు రెగ్యులర్ కార్యదర్శులు ఉన్నారని, మిగిలిన 27 పంచాయతీలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని అన్నారు.

### దాడి కేసులు నమోదు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన గద్దల మహేష్, చంటిపై సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై పొదిల వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 28న అదే గ్రామానికి చెందిన గుర్రం సంజయ్‌పై వీరిద్దరు పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని దాడి చేశారు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే, రామకృష్ణాపురంలో అప్పు చెల్లించే విషయమై గతనెల 23న జరిగిన ఘర్షణలో పాలిశెట్టి సుగుణపై దాడి చేసిన నలుగురిపై బాధితురాలి ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### విప్పలమడకలో బ్రహ్మంగారి నాటకం

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామంలో ఆదివారం రాత్రి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించి స్థానిక కళాకారులు బ్రహ్మం జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ మాత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షల చారీ మాట్లాడారు. పోతులూరి వీరబ్రహేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో అనంతరచారి, వెంకటచారి, పర్వతచారి, రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు ప్రారంభం



వైద్య శిబిరంలో ఎంపీపీ హరిప్రసాద్

ముదిగొండ: మండలంలోని వెంకటాపురం ఆరోగ్య ఉపకేంద్రంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, వైద్యాధికారిణి అరుణాదేవి, ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### రంగయ్య కుటుంబానికి పరామర్శ

చింతకాని: మండలంలోని జగన్నాథపురం, నాగులవంచ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన రేషన్ డీలర్ మండెపూడి రంగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యల్లంపల్లి శేషయ్య కుటుంబాలను సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు నాగార్జున్, గోవిందరావు, భాస్కర్, ఎంపీటీసీ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా మేడే వేడుకలు

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని మండలాల్లో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, బీఆర్‌ఎస్, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ పార్టీల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాలు, కార్మిక స్మారక స్తూపాల వద్ద ఆయా పార్టీల జెండాలను ఆవిష్కరించారు. ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలన్నారు. శ్రమ దోపిడీ లేని సమాజం కోసం మనమంతా ప్రయత్నించాలన్నారు. ఆయా కార్యక్రమాలల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్



తల్లాడలో మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు, నాయకులు



పెనుబల్లిలో జెండా ఎగుర వేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు



వైరారూరల్: విప్పలమడకలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ జాన్‌పాపయ్య



ముదిగొండలో..



కారేపల్లి అంబేడ్కర్ సెంటర్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ నాయకులు



కల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు



ఏన్కూరు: సీపీఐ ఆధ్వర్యంలో..



బోనకల్‌లో..



కల్లూరురూరల్: భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో..



మధిర: మేడే వేడుకల్లో పాల్గొన్న టీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు




సత్తుపల్లిరూరల్: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



ఎర్రుపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చింతకాని: సీపీఎం కార్యాలయంలో..

### ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్/ఖమ్మం సహకారనగర్: అకాల వర్షాలతో తడిసిన ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. సత్తుపల్లిలోని తాపీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు అధైర్యపడొద్దని.. తడిసిన ధాన్యం విషయమై కేసీఆర్‌తో మాట్లాడటం జరిగిందన్నారు. సొసైటీ అధ్యక్షులు కూడా రైతులకు ధైర్యం చెప్పాలని సూచించారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, తాపీ వర్కర్స్ యూనియన్ బాధ్యులు ఎస్‌కే నజీర్, పిడుగు సత్యనారాయణ, మైబు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సండ్ర ఖమ్మం కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌ను కలిసి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెరిగేలా చూడాలని కోరారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ..**

కల్లూరు/కల్లూరు రూరల్: ఇటీవల ఏన్కూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్లూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. ఆయా కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పరామర్శించి మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కే.కమ్లి తల్లి జాన్‌బీ ఆదివారం మృతి చెందగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఇక ఎమ్మెల్యేను కల్లూరు మండలం చెన్నూరులో సీపీఎం మండల కార్యదర్శి మందాల వెంకటేశ్వరావు ఆధ్వర్యాన రైతులు కలిసి వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమాల్లో జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు పాలెపు రామారావు, డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్, బైర్ల కాంతారావు, పప్పుల రత్నాకర్, కాశిమళ్ల పురుషోత్తమరావు, వేము దినాకర్, ఉబ్బన దేవదాసు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరిన జేపీఎస్‌ల సమ్మె

జిల్లా వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె నాలుగో రోజు కొనసాగింది. అన్ని మండలాల్లోని జేపీఎస్‌లకు మద్దతుగా వివిధ పార్టీల నేతలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరు: జేపీఎస్‌లకు సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నాయకులు

## విద్యార్థులను తీర్చిదిద్దడానికే శిక్షణా శిబిరాలు



బోనకల్: వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ వేణుమాదవ్

సత్తుపల్లిరూరల్/బోనకల్/కారేపల్లి: గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా సోమవారం సత్తుపల్లి మండలంలోని సదాశివునిపేట గ్రామంలో జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ క్రీడలను సర్పంచ్ తుంబూరు సరస్వతి ప్రారంభించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు చీకటి శ్రీదేవి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తుందన్నారు. బోనకల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో బాల్‌బ్యాండ్మెంటన్ శిబిరాన్ని ఎంపీడీఓ బోడెపూడి వేణుమాదవ్ ప్రారంభించారు. ఈ శిబిరం ఈ నెల 30వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లల మనో ఉల్లాసానికి వేసవి శిక్షణా శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అదే విధంగా కారేపల్లి గిరిజన సంక్షేమ శాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలల 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో మే 1 నుంచి 15 వరకు వేసవి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఏసీఎం ఎల్.రాములు, ఏటీడీఓ నర్సింగ్ తిరుమలరావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోచ్ అమిరేశి లింగయ్య, ఎంపీఓ శాస్త్రీ, పాఠశాల హెచ్‌ఎం నాయక్, ఉపాధ్యాయులు రాములు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్యామ్, ఎంపీపీ దొడ్డా హైమావతి, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ రోశయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కఠినంగా శిక్షించాలి

బోనకల్: దళితులపై సామూహిక హత్యాయత్నానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. దాడి సంఘటనకు సంబంధించి వీడియోలను చూపించడంతో నిందితులను కఠినంగా శిక్షిస్తామని డీసీపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను వైరా ఏసీపీ రెహమాన్‌ను అడిగి తెలుసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, అంజయ్య, సునీల్, హనుమంతరావు, అశోక్, రవీందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



అడిషనల్ డీసీపీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## ఖమ్మంపాడులో వడదెబ్బపై అవగాహన



వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న లంకా కొండయ్య

మధిర: మండలంలోని ఖమ్మంపాడు ఎస్సీ కాలనీలో ఎండాకాలం వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సోమవారం హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు వెంటనే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్‌ఎస్) ప్యాకెట్లను అందజేసి ఏ విధంగా తాగాలి అనే విషయాలను వివరించారు. వడదెబ్బకు గురైన సందర్భంలో వెంటనే నీడ ప్రాంతానికి చేరుకోవాలని, వెంటనే నీరు తాగకూడదని తెలిపారు. పావుగంట తర్వాత మంచినీరుగాని, ఉప్పు, పంచదార కలిపిన నీటిని గాని, నిమ్మకాయ, ఉప్పు, మజ్జిగ కలిపి కొద్దికొద్దిగా తాగించాలని కోరారు. రంగు, సిల్క్ దుస్తులు ధరించకూడదని, చల్లని కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలన్నారు. గ్రామాల్లో ఐకేపీ, అంగన్‌వాడి, ఆశ కార్యకర్తల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, నాగమణి, నాగూర్ బీ, ముప్వా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తల్లాడ: మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఐకేపీ, సొసైటీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, జె.కిరణ్‌బాబు, గోవింద్ శ్రీనివాసరావు, ఆదూరి వెంకటేశ్వర్లు, మారెళ్ల దేవేందర్, ఎం.రవి, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

### జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో



గంగారంలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

సత్తుపల్లిరూరల్: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో రైతులతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై రాము సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు శ్రీనివాసరావు, రాంబాబు, లక్ష్మణ్‌రావు, కుమారస్వామి, భాగ్యమ్మ, రైతులు పాల్గొన్నారు.

### చంద్రుపట్లలో చర్చి ప్రారంభం



ప్రార్థనలో సంభాని, తదితరులు

కల్లూరురూరల్: మండలంలోని చంద్రపట్లలో నూతనంగా నిర్మించిన సీఎస్‌ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, పీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాస్టర్లు జాన్‌బాబరావు, నక్కా ప్రభాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్, దుర్గా ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రావు, కృష్ణారెడ్డి, రమేష్, బాబురావు, వెంకటేశ్వరావు, నరేంద్ర, జయరాజు, కార్తిక్, గాబ్రియేలు, భారతీరాజా, ఆర్.నాగేశ్వరావు, ప్రసాద్, నాగేశ్వరావు, సందీప్ పాల్గొన్నారు.

## మొక్కజొన్నల కొనుగోళ్లు చేపట్టాలి

మధిర/చింతకాని: రైతులు పండించిన మొక్కజొన్న పంటను మద్దతు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని డిమాండ్ చేశారు. మండలంలోని జగన్నాథపురం తదితర గ్రామాల్లో ఆరబోసిన మొక్కజొన్నలను ఆమె సోమవారం పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలతో నష్టం జరుగుతున్నందున వెంటనే కొనుగోళ్లు చేపట్టాలన్నారు. తొలుత మధిరలో మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల దీక్షకు మల్లు నందిని సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈకార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, అంబటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కోనా ధనికుమార్, నాయకులు బందెల నాగార్జున్, కొప్పుల గోవిందరావు, మడుపల్లి భాస్కర్, షేక్ అబ్దుల్ మజీద్, బొర్రా ప్రసాద్‌రావు, ఆలస్యం బస్వయ్య, కంచం కోటేశ్వరరావు, తోటకూరి అప్పారావు, గోవిందరావు, తాళ్లూరి రమేష్, దారా బాలరాజు, తూమాటి నవీన్ రెడ్డి, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, చిలువేరు బుచ్చిరామయ్య, దుంపా వెంకటేశ్వరరెడ్డి, షేక్ జహంగీర్, గద్దల లాలయ్య, ఆవుల కిరణ్ పాల్గొన్నారు.



చింతకాని : జగన్నాథపురంలో మొక్కజొన్నలను పరిశీలిస్తున్న మల్లు నందిని

**ముష్టికుంట్ల గ్రామంలో..**

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో అకాల వర్షం వలన తడిసిన మొక్కజొన్నలను పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గ నాయకుడు కోట రాంబాబు సోమవారం పరిశీలించి మాట్లాడారు.. ఈ ఏడాది అన్నదాతకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.10 వేలు అందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మందడపు తిరుమలరావు, కృష్ణ, మురళి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి



వేంసూరు: తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు, తదితరులు

తల్లాడ/ఎర్రుపాలెం/వేంసూరు: తల్లాడ, ఎర్రుపాలెం, వేంసూరు మండలాల్లో కురిసిన వర్షానికి వరి పైరు నేలకొరగగా కల్లాల్లో ధాన్యం తడిసిపోయింది. ఈ మేరకు సోమవారం పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయాధికారులు వెంటనే దెబ్బతిన్న పంటలను సర్వే చేసి రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. తడిచిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నరసింహారావు, దుద్దుకూరు తిరుపతిరావు, శ్రీనివాసరెడ్డి, రత్నాల రెడ్డి, శేసిరెడ్డి, నాగరాజు, గాదె కృష్ణారావు, రాలయ రమేష్, వేముల వెంకటనారాయణ, ఉపేందర్‌రెడ్డి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ బాస్కర్ల వీరంరాజు, బాలకృష్ణరెడ్డి, మండల అధ్యక్షుడు పర్సా రాంబాబు, తుమ్మూరు చంద్రమోహన్‌రెడ్డి, దొడ్డపునేని కృష్ణయ్య, చిన్నకృష్ణ తదితరులు ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు చేయాలి...**

కల్లూరు/వైరారూరల్: ప్రభుత్వం తడిసిన ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కోనుగోలు చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు పంపచాయతీలోని పుల్లయ్యబంజర్ శివాలయం ఆవరణలో ఆరబోసిన ధాన్యాన్ని, వైరాలో తడిసిన ధాన్యాన్ని వారు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమక్షంలో మానవతారాయ్ కొనుగోలు కేంద్రం నుంచి ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు ఫోన్ చేసి సమస్య తీవ్రతను వివరించారు. తక్షణమే అధికారులను పంపి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కౌన్సిల్ కార్యదర్శి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, జానీపాషా, షేక్‌బాజీ, కృష్ణయ్య, శివ, హుస్సేన్, నర్సింహారావు, సీతరాములు, మాధవరావు, అఫ్జల్, సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వైరారూరల్: తడిచిన ధాన్యం రాశులను పరిశీలిస్తున్న పువ్వాళ్ల దుర్గాప్రసాద్



ఎర్రుపాలెం: మిర్చి పంటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు